నిజామాబాద్ | కామారెడ్డి వార్త

# ప్రతి ఒక్కరూ భగవత్ స్మరణ చెయ్యాలి

## అశోక నంద తీర్థ స్వామీజీ



బాల్కొండ, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీ నిమిషాంబ దేవి ఆలయంలో స్వామసృష్టిలో పుట్టిన ప్రతి మనిషి,భగవంతుని మీద దృష్టి పెట్టి భగవత్ స్మరణ చెయ్యలని,శ్రీరాముడు పట్ల శబరి శ్రీరాముని స్మరిస్తూ వంద సంవచరాలు ఏకాగ్రతతో ధ్యానిస్తూ రామ దర్శనం చేసుకుందని ఇలాంటి భక్తిని మానవుడు అను సరించాలని హైదరాబాద్కు చెందిన అశోక నంద తీర్థ స్వామీజీ అన్నారు.సోమవారం రాత్రి బాల్కొండలోని శ్రీ నిమిషంభ ఆలయంలో గత తొమ్మిది నెలలుగా జరుగుతున్న శ్రీ మధ్భాభగ్వాగీతా పారాయణం సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై భక్తులను ఉద్దేశించి అన్నారు.ఓ అమ్మవారి ఆలయంలో నిరంతరంగా జరుగుతున్న మధ్భాభగ్వాగీతా పారాయణం జరగతమనేది అద్భుతమని ఇది ఈ ప్రాంతానికి శుభ సూచకమని స్వామీజీ వివరిస్తూనే,ఈ ఆలయంలో సంత్సంగంలో కూర్చోవడం అనేది అదృష్టం, మధ్భాభగ్వాగీతా చదవడం లేదా వినడం అనేది మనిషికి కష్టాల్లో ఉన్నవారికి, భగవంతుని గురించి తెలుసుకొనే వారికి, శ్రీ మధ్భగవత గీతా ద్వారా జ్ఞానం, ధైర్యం,పాటు ఇంట్లో సుఖ:శాంతులతో ఇల్లు అభివృద్ధి చెందుతుందని అన్నారు. భగవద్గీత అనేది శాస్త్రము జీవ కోటి మానవాళికి జీవన విధానాన్ని నేర్పే గ్రంథము. భగవద్గీత ఒక మతానికి ఒక వర్గానికి ఒక కులానికి చెందినది కాదు. భగవద్గీత సమస్త మానవాళికి చెందినదని ఎప్పుడైతే భగవద్గీతలోని అంశాలను శ్రవణం చేసి జీవితంలో అన్వయించుకున్నప్పుడే మన జీవితము సుఖశాంతులతో సాఫీగా జరుగుతుందని అన్నారు.మనిషి జీవితంలో ఐశ్వర్యము కీర్తి ప్రతిష్టలు కోసం తాపత్రయ పడటమే జీవిత లక్ష్యం కాదని,మానవ జన్మలో భగవంతునికి స్మరణ మే ఉత్తమ మైనదని ముంబయిలోని చౌపాటికి చెందిన సీతా రామదాసు అన్నారు.పుట్టిన ప్రతి మనిషి భగవత్ స్మరణ చెయ్యాలని,మరణ సమయంలో భగవంతుని స్మరణమే, నారాయణుని స్మృతికి తెచ్చుకోవడమే మన యొక్క లక్ష్యం. అది నిత్య హరినామ జప సంకీర్తనల వలనె సాధ్యమని అన్నారు. అనంతరం భగవద్గీత పారాయణ వ్యవస్థాపకులు బి.రవికిరణ్ మాట్లాడుతూ శ్రీ నిమిషంభాదేవి ఆలయంలో గత తొమ్మిది నెలల నుండి ప్రతి సోమవారం సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు భగవద్గీత పారాయణలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం భక్తులకు పాయసం, పులి హోరాను బాల్కొండకు చెందిన బి.ఆర్.మనెమ్మ,నర్సింగ్ రావు, శిరీష, శ్రావణ్ కుమార్, పావనిసుధ, లింబేస్, నరేష్, సంయుక్త, సాత్విక, కుటుంబం వారు భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో బి.సురేఖ జనార్ధన్,శ్రీ నిమిషంభ దేవి ఆలయ పూజారి బి.కృష్ణారావు జోషి,తోపారం రాజు, బి.గంగాధర్ చౌదరి,బి.ఆర్. నర్సింగరావు, తౌటు రామ కృష్ణ, బి.నరేష్, మండజి మారుతి,బి.ధనలక్ష్మి సంధ్య పద్మ, యన్. అర్.ఐ.శంకర్,సాయికుమార్ఇస్కాన్భక్తులు పాల్గొన్నారు.

# వాహనదారులు జాగ్రత్త.. స్పీడ్ గన్ చూస్తోంది



మద్నూర్ ప్రభాతవార్త డిసెంబర్ 13

రోడ్డు ఖాళీగా ఉందని స్పీడ్ పెంచారో స్పీడ్గా దొరికపోతారు, వాహనాల మితిమీరిన వేగానికి కళ్లెం వేసేందుకు పోలీసులు నియంత్రణ చర్యలు చేపట్టారు. స్పీడ్గా దూసుకెళ్లే వాహనాలను గుర్తించి జరిమానాలు విధిస్తున్నారు. ఇందుకోసం స్పీడ్గన్లు వినియోగిస్తున్నారు. మండలం మీదుగా వెళ్లే సంగారెడ్డి నాందేడ్ జాతీయ మార్గం పై స్పీడ్ గన్ లు దర్శనమిచ్చాయి. విస్తరణ పనులు కూడా పూర్తి అయినా నేపథ్యంలో వాహనాల వేగం ఒక్కసారిగా పెరిగిపోయింది. ఇలా వాహనదారులు విపరీతమైన స్పీడ్తో దూసుకెళ్లడంతో పాటు ప్రమాదాలకు కారకులవుతున్నారు. ఈ పరిణామాలను పరిగణనలోకి తీసుకున్న పోలీసులు స్పీడ్కు కళ్లెం వేసే దిశగా చర్యలకు ఉపక్రమించారు. ఇందులో భాగంగా మండలం లోని పలు ప్రాంతాలలో స్పీడ్ గన్ లు దర్శనమిస్తున్నాయి. వేగం 80 నుండి 90 దాటిందో మీ జేబుకు చిల్లు పడ్డట్లే.

# ఫ్లాట్ ఫామ్ పైకి దూసుకొచ్చిన బస్సు

## చికిత్స పొందుతూ యువతి మృతి



ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త

ఆర్మూర్ బస్టాండ్ లో అనిత(20) యువతి పైకి బస్సు దూసుకురావడంతో తీవ్ర గాయాలై చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ ఘటన ఆర్మూర్ బస్టాండ్లో జరిగింది. అదిలాబాద్ పట్టణ దోబి కాలనీకి చెందిన పున్న అంజయ్య జైనథ్ లైబ్రరీలో అటెండర్గా పని చేస్తున్నాడు. భార్య రిమ్స్ లో పారిశుద్ధ కార్మికురాలుగా పనిచేస్తుంది. కాగా వీరికి కవల అమ్మాయిలతో పాటు మరో కూతురు ఉన్నారు కవలలు అనిత( 20),సునీత నర్సింగ్ విద్య పూర్తి చేశారు. మూడో కూతురు ఇంటర్ చదువుతుంది అనితకు పెళ్లి చేయాలని కుటుంబ సభ్యులు ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలో నిజామాబాదులో బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వచ్చేందుకు ఆదివారం రాత్రి ఆర్మూర్ బస్టాండ్ కు చేరుకున్నారు. ప్లాట్ ఫామ్పై వేచి చూస్తున్న క్రమంలో బస్సు అని మీదిగా దూసుకు రావడంతో తీవ్ర గాయాల పాలయింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది సోమవారం సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు కూతురికి పెళ్లి నిశ్చయమైన సమయంలో ఈ ఘోరం జరగడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నిలిపింది. పోలీసులు సంఘటన స్థలాన్ని వెళ్లి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తుంటే తెలిపారు.

# ఢిల్లీకి బయలుదేరి వెళ్లిన ఎమ్మెల్యేలు



మద్నూర్ ప్రభాతవార్త డిసెంబర్ 13

ఢిల్లీలో నూతనంగా ప్రారంభిస్తున్న బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా నుంచి కామారెడ్డి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, జుక్కల్ ఎమ్మెల్యే అసెంబ్లీ ప్యానల్ స్పీకర్ హన్మంత్ షిండే, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్, డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, ఉమ్మడి జిల్లాల జడ్పీ మాజీ చైర్మన్ దపేదర్ రాజు, బాన్సువాడ బి ఆర్ ఎస్ నియోజకవర్గం ఇంచార్జ్ పోచారం సురేందర్ రెడ్డి, కామారెడ్డి జిల్లా బిఆర్ ఎస్ అధ్యక్షులు ముజీ బోద్దిన్లు మంగళవారం బయలుదేరి వెళ్లారు. వీరి వెంట కామారెడ్డి జిల్లా రైతుబంధు అధ్యక్షులు అంజిరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి ధర్నా



బాన్సువాడ డిసెంబర్ 13 ప్రభాతావార్త.

బాన్సువాడను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ కన్వీనర్ కొత్తకొండ భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజలకు స్వచ్ఛమైన పాలన ప్రజల సౌకర్యం జిల్లాలను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడం జరిగిందని, దీంతో పది జిల్లాలు ఉన్న తెలంగాణ 33 జిల్లాలుగా ఏర్పడడం జరిగిందన్నారు. బాన్సువాడ నియోజకవర్గానికి చుట్టుపక్కల 50 కిలోమీటర్ల పరిధిలో 22 మండలాలు ఉన్నాయని, బాన్సువాడకు 22 మండలాలతో జిల్లా ఏర్పాటు అయితే జుక్కల్, బాన్సువాడ, నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలకు ఎంతో సౌలభ్యకరంగా ఉండటమే కాకుండా వ్యాపార పరంగా బాన్సువాడ ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో ఇప్పటికే 9 మండలాలు ఉండగా, జూక్కల్ నియోజకవర్గంలో ఏడు, నారాయణఖేడ్ నియోజకవర్గంలో కంగ్టి,కల్హేర్, సిర్గాపూర్, తడ్కల్ మండలాలను కలుపుకొని బాన్సువాడను జిల్లా ఏర్పాటు అయితే విద్యాపరంగా, వాణిజ్యపరంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. జిల్లాల ఏర్పాటు ప్రక్రియ కమిటీల్లో స్టీరింగ్ కమిటీ సభ్యుడైన సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడను జిల్లా ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలన్నారు.. జిల్లా ఏర్పాటుకు అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులు, మేధావులు, ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు ఏకమై బాన్సువాడ జిల్లా ఏర్పాటుకు ఉద్యమిచ్చి అందరి సహకారంతో బాన్సువాడ ను జిల్లా కేంద్రంగా ఏర్పాటు ప్రక్రియ ప్రకటన వచ్చేంతవరకు ఒక్క తాటిపై ఉండి నిలబడి ఉద్యమిద్దమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కొత్తకొండ భాస్కర్, కో కన్వీనర్ భూపాల్ రెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ ,చీదర సాయిలు జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి శంకర్ గౌడ్ ,బాన్సువాడఅధ్యక్షులు శ్రీనివాస్, బాన్సువాడ రూరల్ అధ్య క్షులు సాయిబాబా ,బిజెపి పట్టణ కార్యదర్శి కునాల గంగారెడ్డి ,బోడ లక్ష్మణ్ శ్రీకాంత్ , నసురుల్లాబాద్ మండల అధ్యక్షులు హనుమాన్లు , బీర్కూర్ మండల అధ్యక్షులు సాయికుమార్ ,కోటగిరి మండల అధ్యక్షులు ప్రకాష్ పటేల్ ,సూర్యకాంత్ ,పాశం భాస్కర్ రెడ్డి ,అంజయ్య ,సుధాకర్ ,మహేష్ ,బీజే వైఎం జిల్లా ఉపాధ్యక్షుడు రాజా సింగ్ ,బీజేవైఎం మండల అధ్యక్షుడు అశ్విని, బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి విశాల్, బీజేవైఎం బీర్కూరు మండల అధ్యక్షులు రాహుల్ ,కన్వీనర్ శ్రీకాంత్ ,పోల్కం గోపాల్ ,వినోద్ ,జి రాజు, గంగాధర్ ,అజయ్ ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గుర్జగుంటలో బోరుబావి తవ్వకం ప్రారంభం



బిక్కనూర్, ప్రభాతవార్త:

మండలంలోని గుర్జకుంట గ్రామంలోని వైకుంఠధామంలో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ నిధులతో మంగళవారం బోరు బావి తవ్వకాన్ని సర్పంచ్ కందడి మనోహార రమేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మీ నరసింహులు, వార్డు మెంబర్లు, విడిసి అధ్యక్షులు బద్దం దుర్గారెడ్డి, యూత్ ప్రెసిడెంట్ పుట్టా రమేష్,పార్టీ సభ్యులు రవీందర్ రెడ్డి, నరేష్, శ్రీనివాస్ రెడ్డి బాలరాములు తదితరులు పాల్గొన్నారు.

# పీఎం కిసాన్ ఈ కేవైసీ సదస్సు



నస్రుల్లాబాద్, ప్రభాతవార్త

నస్రుల్లాబాద్ మండలంలో మంగళవారం రోజున అంకుల్ తాండ గ్రామంలోని సమన్ నిధి పథకం నిర్వహించడం జరిగింది ఈ భాగంలో రైతులకు మీసేవ సిబ్బంది ద్వారా కేవైసీ చేయడం జరిగింది ఈ కేవైసీ చేసుకోకపోతే పీఎం కిషన్ డబ్బులు రావని తెలపడం జరుగుతుంది ఇంకా పీఎం కిసాన్ డబ్బులు రానివారు రైతులు దగ్గరలో ఉన్న మీ సేవకి కేంద్రంలో ఈ కేవైసీ చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు మీసేవ సిబ్బంది గ్రామపంచాయతీ కారోబారి మరియు రైతులు పాల్గొన్నారు

# టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్కు సన్మానం



సిరికొండ,ప్రభాతవార్త

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు గా నియమితులైన సిరికొండ వాస్తవ్యులు తహెర్ బిన్ హందాన్ ను మంగళవారం రోజున జామ మస్జిద్ సిరికొండ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ముందుగా అధ్యక్షులు ముషీర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాటాడుతూ మారుమూల మండల వాస్తవ్యులు, అంచెలంచెలుగా ఎదిగి కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు అందిస్తున్న తహెర్ అన్నను పిసిసి వైస్ ప్రెసిడెంట్ గా నియమించడం గర్వాంగా ఉందన్నారు. తహెర్ మాట్లాడుతూ... తన సేవలను గుర్తించి, తనపై నమ్మకంతో ఉపాధ్యక్ష పదవిని కట్టబెట్టి నందుకు, తన బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించి,పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌస్ బాషా,ఆసీస్,సాలం బిన్ హమీద్,అర్షద్,సలావుద్దీన్,హైమాడ్ బిన్ ఆమీర్,అసద్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

సిరికొండ,ప్రభాతవార్త

మండలంలోని కొండాపూర్ గ్రామంలో మంగళవారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. తీగల నిఖిల్ 14 వెయిల ఐదు వందలు,మొగిలి శ్రీలత 10 వెయిల ఐదు వందలు, మామిడి మౌనిక 12 వెయిలు,గున్నాల కవిత 19 వెయిల ఐదు వందలు, కన్నపురం సాయగౌడ్ 30 వెయిల ఐదు వందలు, బ్రహ్మయ్య 12 వెయిలు చెక్కులను స్థానిక సర్పంచ్ పొడేండ్ల రమేష్ అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు మంజూరుకు సహకరించిన రురల్ ఎమ్మెల్యే, టీఎస్ ఆర్టీసీ చెర్మెన్ బాజిరెడ్డి గోవర్ధన్,దర్పల్లి జడ్పిటిసి బాజిరెడ్డి జగన్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చెర్మెన్ అబ్బాస్,తెరాస గ్రామశాఖ అధ్యక్షులు కళ్యాణ్ గౌడ్,రైతు సమన్వయ సమితి గ్రామ అధ్యక్షుడు బాల గంగారాం,మాజీ ఎంపిటిసి చందర్,వార్డు సభ్యులు లక్ష్మీ పాల్గొన్నారు.



# కడుపునొప్పి భరించలేక వృద్ధురాలు ఆత్మహత్య



బిక్కనూర్, ప్రభాతవార్త:

కడుపునొప్పి బాధ భరించలేక వృద్ధురాలు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని జంగంపల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన బాలవ్వ (55) గత కొంతకాలంగా కడుపు నొప్పితో బాధపడుతుంది. ఎన్ని ఆస్పత్రులు చూపించిన కడుపు నొప్పి తగ్గకపోవడంతో సోమవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో గుర్తుతెలియని పురుగుల మందు సేవించింది. కుటుంబ సభ్యులు వచ్చి చూసేసరికి అపస్మారక స్థితిలో ఉన్న బాలవ్వను చికిత్స నిమిత్తం కామారెడ్డి హాస్పిటల్ తరలించారు. బాలవ్వ చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మరణించగా, విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సబ్ ఇన్స్పెక్టర్ ఆనంద్ గౌడ్ తెలిపారు.

# ప్రశాంతతకు నిలయం సంగంతాండ



నస్రుల్లాబాద్ (ప్రభాతవార్త)

నస్రుల్లాబాద్ మండలంలోని సంగం తాండ గ్రామంలో పల్లె అంటేనే ప్రకృతి నిలయాలు ఇలాంటి సౌందర్యాలకు మరింత శోభ నిచ్చేలా.. పల్లెలకు కొత్త అందం తెచ్చేలా ప్రకృతి వనాల నిర్మాణం జరుగుతుంది రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లె ప్రగతి వనం ఏర్పాటు చేసింది గ్రామస్తులకు పట్టణాలలో మాదిరిగా పార్కులు పల్లెల్లోనూ కనువిందు చేస్తున్నాయి సంగం సర్పంచ్ పి లక్ష్మి పి విట్టల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రగతి వనంలో బెంచీలు కూడా ఏర్పాటు చేశారు రకరకాలుగా పూల మొక్కలు పండ్లు చెట్లు పెంచడం జరిగింది సందర్భంగా సీఎం కేసీఆర్ ఆలోచనతో రూపొందించిన ప్రకృతి వనాలు అద్భుతంగా ఉన్నాయని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా కృషితో పల్లె ప్రగతి వనం ఏర్పాటు చేశారు గ్రామస్తులకు యువకులకు విశ్రాంతిగా ఆకర్షంగా ఉన్నట్టుగా గ్రామస్తులు తెలిపారు.

# బోధన్ కేంద్రంగా నూతన జిల్లాను ఏర్పాటు చేయాలి

## బోధన్ బార్ అసోసియేషన్



బోధన్, డిసెంబర్13 ప్రభాతవార్త :

బోధన్ కేంద్రంగా నూతన జిల్లాను ఏర్పాటు చేయాలని బోధన్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గంగారెడ్డి, ఈశ్వర్ లు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని కోర్టు సముదాయ భవనం బార్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాదులతో కలిసి బోధన్ ను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బోధన్ను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నుండి కార్యాచారణ మొదలు పెడతామని, తెలంగాణ రాష్ట్రం కోసం న్యాయవాదులు ఏ తరహా ఉద్యమాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాదించారో, ఆ తరహా ఉద్యమం తో బోధన్ ను జిల్లా కేంద్రంగా ప్రకటించేంతవరకు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి తర్ల శంకర్, సంయుక్త కార్యదర్శి మహమ్మద్ వాజిద్ హుస్సేన్, సాంస్కృతిక క్రీడా కార్యదర్శి అజయ్ కుమార్, సీనియర్ న్యాయవాదులు అర్జున్ రాండర్, నరేష్ కులకర్ణి, విద్యాసాగర్, ప్రభుత్వ న్యాయవాది నందకుమార్, కాశీం భాషా, ఎగ్జిక్యూటివ్ సభ్యులు నాయక్ సాయిలు, బాణావత్ రమేష్ శంకర్, ఆరిఫుద్దీన్, మాజీద్, సిహెచ్ హనుమంతరావు, గంగాధర్ గౌడ్, లక్ష్మణ్, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాంత్ కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ

బోధన్, డిసెంబర్13 ప్రభాతవార్త :

విద్యార్థి శ్రీకాంత్ పాటిల్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తలారి నవీన్ తెలిపారు. మంగళవారం బోధన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, శ్రీకాంత్ ను హత్య చేసిన నిందితులను, వారికి సహకరించిన వారిని శిక్షించాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ విగ్రహం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ పోలీసులు వారిని అరెస్టు చేసి పోలీస్ ఠాణా తరలించడం జరిగింది. జిల్లా మైనారిటీ వైస్ చైర్మన్ సాజిత్ , ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోత్ సాయి కృష్ణ, వాయద్, ఇనాయత్ అలీ, బీఎస్పీ రామ్ చందర్ తదితరులు ఉన్నారు.



# అనీమియాతో బాధపడుతున్న గర్భిణీ స్త్రీకి రక్తదానం

- 16 వ సారి రక్తదానం చేసిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ నవీన్
- ఐవిఎఫ్ రక్తదాతల తెలంగాణ రాష్ట్ర, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

కామారెడ్డి ప్రభాతవార్త, డిసెంబర్ 13

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం అనీమియా వ్యాధితో బాధపడుతున్న అయేషా తబస్సుం (24) గర్భిణీ స్త్రీకి అత్యవసరంగా బి నేగిటివ్ రక్తం అవసరం కావడంతో పాల్వంచ గ్రామానికి చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ నవీన్ కు తెలియజేయడంతో వెంటనే స్పందించి కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వి.టి.ఠాకూర్ రక్తనిధి కేంద్రంలో 16వ సారి రక్తాన్ని అందజేసి ప్రాణాలను కాపాడడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్, ఐవిఎఫ్ తెలంగాణ రాష్ట్ర రక్తదాతల సమన్వయకర్త డాక్టర్ బాలు మాట్లాడుతూ అన్ని దానాల కంటే రక్తదానం గొప్పదని రక్తదానానికి యువతి యువకులు ముందుకు రావాలన్నారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం,15 రోజులకోసారి ప్లేట్ లెట్స్ ను దానం చేసి ప్రాణాలను కాపాడవచ్చునన్నారు. రక్తదానానికి ముందుకు వచ్చిన రక్తదాత నవీన్ కి, కామారెడ్డి జిల్లా కలెక్టర్,రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు జతేష్ వి పాటిల్, తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి.టి. ఠాకూర్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది చందన్,శ్రవణ్,వసీం అబ్దుల్ పాల్గొనడం జరిగింది.



# విద్యార్థుల సమస్యలు కేసీఆర్ ప్రభుత్వానికి పట్టవా

**కామారెడ్డి ప్రభాతవార్త , డిసెంబర్ 13**

రెండేండ్లుగా చెల్లించని ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్ బకాయిలు 3వేలకోట్లు విడుదల చేయాలనీ పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు సురేష్ అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ రెండేండ్లుగా చెల్లించని రూ.3,100 కోట్ల బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ పి డి ఎస్ యు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చలో కామారెడ్డి కలెక్టరేట్ నిర్వహించారు. కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించి, విద్యార్థులు కలెక్టరేట్ గెట్ ముందు ధర్నా నిర్వహించరు. అనంతరం పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు జి సురేష్ మాట్లాడుతూ, స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ కోసం ఎదురు చూస్తున్నా 15 లక్షల మంది స్టూడెంట్స్ చదువుల పట్ల కనికరం చూంని కేసిఆర్ ఉదాసీన వైఖరి విడనాడాలన్నారు. మరోవైపు డబ్బులు కట్టకపోవడంతో కాలేజీ మేనేజ్ మెంట్లు సర్టిఫికెట్లు ఇవ్వక స్టూడెంట్ల ఉన్నత చదువులకు ఇబ్బందుల దృష్ట్యా కొందరు పేరెంట్స్ బయట అప్పు తెచ్చి కాలేజీ ఫీజులు కడుతున్నారు. తెచ్చిన అప్పులకు రోజు రోజుకు వడ్డీ పెరిగిపోతోందని, ఇంకొంత మంది ఫీజులు చెల్లించలేక, సర్టిఫికెట్లు కాలేజీలోనే వదిలేసి పైచదువులు ఆపేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు సర్కార్ వెంటనే స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకుండా సీఎం కేసీఆర్ విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కాక చాలా మంది విద్యార్థులు పార్ట్ టైం జాబ్ చేసి కాలేజీ ఫీజులు కట్టుతున్న దౌర్భాగ్యం బంగారు తెలంగాణాలో నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండేండ్లుగా ఫీజులు చెల్లించకపోవడం, విద్యా వ్యవస్థపై సర్కార్ చిత్తశుద్ధికి నిదర్శనం అని




అన్నారు. ఫీజులు కట్టలేక కొంత మంది స్టూడెంట్లు మధ్యలోనే చదువులు మానేస్తున్నరని వెంటనే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరల దృష్ట్యా విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందలేక ప్రభుత్వ వాస్తు గృహ విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచమని విద్యార్థులు కోరుతున్న కేసీఆర్ సర్కార్ పెడచెవెన పెడుతుందన్నారు. మెస్ కాస్మోటిక్ చార్జిలు పెంచాల్సిన ప్రభుత్వం కనీసం విద్యార్థులకు ఇవ్వాల్సిన మెస్, కాస్మోటిక్ చార్జీల బకాయిలను కూడా విడుదల చేయని దుర్మార్గ పాలన కొనసాగిస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షులు సరిచందు, జిల్లా సహాయ కార్యదర్శులు కృష్ణ, అరవింద్, జిల్లా నాయకులు సచిన్ , నవీన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# బాన్సువాడ మండలంలో ఎంపీపీ సుడిగాలి పర్యటన





**బాన్సువాడ డిసెంబర్ 13 ప్రభాతవార్త**

బాన్సువాడ మండలంలో మంగళవారం బాన్సువాడ ఎంపీపీ సుడిగాలి పర్యటన నిర్వహించారు. బాన్సు వాడ మండలం పరిధిలోని అవాజపల్లి తాండా గ్రామం లోని అంగన్వాడీ కేంద్రం ప్రథమీక పాఠశాల లను బాన్సువాడ ఎంపిపి శ్రీమతి దొడ్ల నీరజా వెంకట్ రామ్ రెడ్డి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదేవిధంగా హన్మాజిపెట్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కూడా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న చిన్నారులు బాలింతలు, విద్యార్థిని విద్యార్థులతో ఎంపిపి ముచ్చటించారు. మధ్యాహ్నం భోజనం రుచికరంగా ఉంటున్నయా, సమయాని భోజనం అందిస్తున్నార, గ్రుడ్డు పాలు చిన్నారులకు బాలింతలకు అందిస్తున్నార అని వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పాటశాల తరగతి గదులు, వంట గది, పాటశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని అంగన్వాడీ కేంద్రం సిబ్బందికి పాటశాల సిబ్బందికి సూచిం చారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు హన్మజిపెట్ గ్రామ సర్పంచ్ సుభాష్, ఎంపిటిసి సుధాకర్ రెడ్డి, స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

# మానవ హక్కుల వేదిక రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## జిల్లా అధ్యక్షుడు గంగులు

**బోధన్,డిసెంబర్13 ప్రభాతవార్త :**

మానవ హక్కుల వేదిక 9వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు గడ్డం గంగులు పిలుపునిచ్చారు. మంగళవారం బోధన్ పట్టణంలోని పీఆర్టీయూ భవన్ లో మానవ హక్కుల వేదిక జిల్లా ప్రతినిధులు మహ్మద్ అహ్మద్, మారుతి లతో కలిసి మహాసభల కర పత్రాల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు గంగులు మాట్లాడుతూ మానవ హక్కుల వేదిక తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల 9వ మహాసభ లను డిసెంబర్ 17,18 తేదీలలో నిజామాబాద్ జిల్లా కేంద్రం ప్రగతి నగర్ లోని మున్నూరు కాపు కళ్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా 17న ప్రజాస్వామ్యం పై హిందుత్వ దాడి అనే అంశం పై ప్రముఖ రచయిత ఆకార్ పటేల్, భూ సమస్యలు, ప్రజల హక్కులు అంశం పై ప్రముఖ పరిశోధకురాలు ఉషా సీతా లక్ష్మి , ఆదివాసీ సంస్కృతి, విధ్వంసం అనే అంశం పై జర్నలిస్ట్ ఆకాష్ పోయం లు ప్రసంగిస్తారని అన్నారు. 18న సంస్థాగత నిర్మాణాల పై చర్చ ఉంటుందని విద్యావంతులు, మేధావులు, ప్రజాసంఘాల నాయకులు అధిక



సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోధన్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్య దర్శి ఈశ్వర్, న్యాయవాది శ్రీనివాస్, విశ్రాంత మండల విద్యాశాఖాధికారి కందారే శంకర్, టిఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు అద్దంకి లింగన్న, ఇఫ్టూ జిల్లా ప్రతినిధి వరదయ్య, దాల్ మల్కా పోశెట్టి, సురేష్ , సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి షేక్ బాబు, పెన్షనర్స్ అసోసియేషన్ ప్రతినిధి అద్దంకి ఉషాన్ లు పాల్గొన్నారు.

# విద్యార్థి మృతి పట్ల పారదర్శకంగా విచారణ చేపడతాం




**బోధన్,డిసెంబర్13 ప్రభాతవార్త :**

శ్రీకాంత్ అనుమానస్పద మృతి పట్ల పారదర్శకంగా విచారణ చేపట్టి భాదితులకు న్యాయం చేస్తామని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ నాగరాజు తెలిపారు. మంగళవారం ఆయన బోధన్ పట్టణంలోని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం సీఐ కార్యాలయంలో ఏసీపీ కిరణ్ కుమార్‌తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. విద్యార్థి శ్రీకాంత్ అనుమానస్పదంగా మృతి చెందడంతో టాస్క్ ఫోర్స్ పోలీసులతో విచారణ చేపడుతున్నామన్నారు. ఫోరెన్సిక్ బృందంతో పోస్టు మార్టం నిర్వహించామని పేర్కొన్నారు. మృతుని కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేపడుతున్నామని, యువకుడు శ్రీకాంత్ ది హత్యగా నిరూపితమైతే ఎంతటి వారైనా ఉపేక్షించేదిలేదని, చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఏదైతే పోలీస్ అధికారులపై బాధిత కుటుంబ సభ్యులు ఆరోపణలు చేస్తున్నారో, అట్టి విషయంపై విచారణ చేపట్టి శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## శోకసంద్రంలో శ్రీకాంత్ అంత్యక్రియలు

**బోధన్,డిసెంబర్13 ప్రభాతవార్త :**

మండలం లోని ఖండ్గావ్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ పాటిల్ గత మూడు నెలల క్రితం అదృశ్యమై సోమవారం శవమై కనిపించడంతో, మంగళవారం మృతుని స్వగ్రామంలో పోలీసుల సమక్షంలో గ్రామస్థుల నడుమ అంత్యక్రియలు నిర్వహించారు. శ్రీకాంత్ మృతి పట్ల గ్రామస్తులు దుఃఖ సాగరంలో మునిగిపోయారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు అంత్యక్రియలలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ



**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

మంగళవారం ఆర్మూర్ పట్టణంలో ఎమ్మెల్యే జీవన్ అన్న సూచనల మేరకు మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ ఈరోజు సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో శ్రీమతి పండిత్ వినిత పవన్ విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మున్నాభాయ్ మరియు స్థానిక కౌన్సిలర్ ఇంతియాజ్ మరియు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ దుర్గా రెడ్డి మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఉద్దేశించి చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మరియు ఆర్మూర్ ఎమ్మెల్యే కృషితో విద్యార్థులకు శీతాకాలం ఇబ్బంది లేకుండా దుప్పట్ల పంపిణీ చేయడం జరిగిందని తెలపడం జరిగింది.

# సర్కార్ దవఖానలో ఆర్మూర్ జూనియర్ జడ్జి ప్రసవం

**ఆదర్శంగా నిలిచిన ఆర్మూర్ జూనియర్ సివిల్ జడ్జ్ శాలిని**

**తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రిలో రూపురేఖలు మార్పు ప్రైవేటు ఆసుపత్రిల కన్నా మిన్న ప్రభుత్వ ఆస్పిటల్**

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

ఆర్మూర్ జూనియర్ జడ్జ్ సర్కార్ దావకానలో జడ్జి ప్రసవం ఇతరులకు ఆదర్శంగా జడ్జి శాలిని. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రభుత్వ దావకానాలు అన్ని సౌకర్యాలతో ప్రజలకు ఉపయోగపడే విధముగా డాక్టర్స్ అందుబాటులో ఉంటున్నారు. దానిలో భాగంగా హనుమకొండ చౌరస్తా ఒకప్పుడు సర్కారు దావకాలను వెళ్లాలంటేనే సామాన్యులు భయపడేవారు ఉన్నత వర్గాల వారు ఆ వైపు చూసే వారే కాదు కానీ తెలంగాణలో పరిస్థితి మారుతున్నది. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టడంతో సర్కారు ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగు పడుతున్నాయి. ఉన్నత హెూదాలో ఉన్న వారు సైతం ప్రభుత్వ ఆసుపత్రిలో పురుడు పోసుకునేందుకు ముందుకు వస్తున్నారు. అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు ఎందుకు తాజా ఉదాహరణ జూనియర్ సివిల్ జడ్జి రాచర్ల శాలిని. వరంగల్ జిల్లా పాపయ్యపేట చమన్ ప్రాంతానికి చెందిన ఆమె ఆర్మూర్ కోర్టులో జూనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆమె భర్త ప్రశాంత్ హైదరాబాద్ హాయత్ నగర్ కు చెందిన ఓ కంపెనీలో ప్రోడక్ట్ మేనేజర్ గా పని



చేస్తున్నారు. జడ్జి శాలినికి పురిటి నొప్పులు రావడంతో అనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వెళ్లారు. సామాన్య మహిళా మాదిరిగా వచ్చిన ఆమెకు అక్కడి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు శస్త్ర చికిత్స ద్వారా ప్రసవం జరిపించారు. ఆమె పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు సర్కారు ఆసుపత్రుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించేందుకే తాను ఇక్కడ డెలివరీ చేయించుకున్నట్లు సంతోషంగా చెపుతున్నారు జడ్జి శాలిని. జూనియర్ సివిల్ జడ్జి ఓదాలా ఉన్న శాలిని ప్రభుత్వ ఆసుపత్రిలో పోడు పోసుకోవడం అభినందనీయమని డి ఎం హెచ్ ఓ సాంబశివరావు కొనియాడారు. శాలినికి ఆసుపత్రి సూపర్డెంట్ విజయలక్ష్మి డాక్టర్ సరళ దేవి ఆధ్వర్యంలో కేసీఆర్ కిట్టును అందజేశారు.

# అయ్యప్ప స్వాములకు భిక్ష



**బోధన్, డిసెంబర్13 ప్రభాతవార్త :**

బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ భీముని గుట్టపై గల అయ్యప్ప స్వామి దేవాలయం లో మంగళవారం పట్టణానికి చెందిన జహంగీర్ కుటుంబ సభ్యులు అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప మాలదారులకు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలదారులు, భక్తులు పాల్గొన్నారు.

# ఆర్టీసి సేవలను సద్వినియోగం చేకుకోవాలి



**బిచ్కుంద, ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రం లో ఆర్టీసీ ప్రయాణం సురక్షితమని వివిధ రూపాల్లో ఇస్తున్న రాయితీలను ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని బాన్సువాడ డిఎం సదాశివ్ అన్నారు. మంగళవారం బిచ్కుంద మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో ఆర్టీసీ కళాబృందంచే నాట్యం, పాటలు, కలా రూపంలో ఆర్టీసీ ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలకు వివరించారు. అనంతరం డిపో మేనేజర్ సదాశివ్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేయడం వల్ల సురక్షితంగా తమ గమ్యాలకు చేరుకోవచ్చని ప్రైవేట్ వాహనాలలో ప్రయాణం చేసి ప్రమాదాలకు గురై ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. ఆర్టీసీ ద్వారా విద్యార్థులకు, డయాలసిస్ పేషెంట్లకు వృద్ధులకు ఫ్రీడమ్ ఫైటర్స్ కు జర్నలిస్టులకు వికలాంగులకు రాయితీలు కల్పిస్తూ సురక్షితమైన ప్రయాణం కోసం ఆర్టీసీ బస్సు లోనే ప్రయాణం చేయాలని ఆర్టీసీని ఆదరించాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు. ఆయన వెంట కంట్రోలర్ లింగురాం, ఆర్టీసీ సిబ్బంది రాములు, సాయిలు, అశోక్ సిబ్బంది ఉన్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు వరం

**బాల్కొండ, ప్రభాతవార్త**

బాల్కొండ మండలంలోని 8 గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సోమవారం మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయిన చెక్కులను తెరాస మండల పార్టీ అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి బాధితుల కుటుంబాలకు అందజేశారు. ఈసందర్భంగా ఎంపీపీ లావణ్య-లింగా గౌడ్, మండల నాయకులతో కలిసి వారు మాట్లాడారు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి ప్రశాంత్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహా యనిది ద్వారా పేద,సామాన్య,ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని అన్నారు. అనారోగ్యంతో హసూపత్రిలో చేరిన పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మెరుగైన వైద్యం అందుతోందని,మంత్రి ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో 22 కుటుంబాలకు లబ్ధిచేకూరేలా ముఖ్యమంత్రి ఆర్థిక సహాయనిధి చెక్కులను అందజేయడం జరిగిందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిరుపేదల కోసం మెరుగైన వైద్యం అందించేందుకు వెసులుబాటు కల్పిస్తుందని అన్నారు.ముఖ్యమంత్రి సహాయ ద్వారా ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలను ఆదుకుంటున్నారని అన్నారు.లబ్ధిపొందిన కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి ప్రశాంత్ రెడ్డికి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీకాంత్ యాదవ్,నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు తౌటు గంగాధర్,రైతు బంధు మండల కో ఆర్డినేటర్ నాగులపల్లి రాజేశ్వర్,గ్రామ శాఖ అధ్యక్షులు సాగర్ యాదవ్, కోటగిరి శ్రీకాంత్ చారి, న్యావానంది సాయన్న,ఎంబరి నర్సయ్య, సర్పంచిలు చాట్లపల్లి వనజ-గోవర్ధన్ గౌడ్,పెంటు లింబాద్రి,గద్చందా




కల్పన-అనిల్,కర్రె కల్యాణి-గంగయ్య,ఎంపీటీసీ సభ్యులు అనుగుల రాంరాజ్ గౌడ్,ససుగుల శ్యామ్ సుందర్,ఉప సర్పంచ్లు షేక్ వాహబ్, జక్క లింబారెడ్డి,ఎంబరి మహిపాల్,జాపు మహేష్,సొసైటీ డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్ గౌడ్,సల్ల పెద్ద నర్సయ్య,వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సయ్యద్ మాజారోద్దీన్,వార్డు సభ్యులు గాండ్ల రాజేష్,మాజీ ఎంపీటీసీ సబ్యులు మహమ్మద్ ఇఫ్తాకరోద్దీన్,తెరాస మండల నాయకులు ద్యావతి రాజు(మురళీ),ధర్మాయి రాజేందర్,గడ్డం రవి,జంగం రాజేశ్వర్,తోపారం గంగాధర్,పిట్ల దయాకర్,పులింటి సుదర్శన్,జున్ను కిషోర్ గౌడ్,తొగటి మురళీ,%బ్రా% ప్రసాద్,మగ్గిడి రాయదాసు,అల్వల మధు,మహమ్మద్ జావీద్, సులేమన్,తెడ్డు చక్రి,వివిధ గ్రామాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మెండోరా ఎంపీడీవోగా శ్రీనివాస్



**మెండోరా ప్రభాతవార్త:**

మండల ఎంపీడీవో గా శ్రీనివాస్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం ఎంపీడీవో గా పనిచేసి బదిలీపై మెండోరా కు వచ్చారు.ఎంపీడీవో శ్రీనివాస్ గతంలో ఉమ్మడి బాల్కొండ, మెండోరా మండలాల్లో పనిచేశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో శ్రీనివాస్ ను ఎంపీపీ సుకన్య కమలాకర్, ఎంపీడీవో సంతోష్ కుమార్ కార్యాలయ సిబ్బంది సన్మానించారు.

# పిట్లంను డివిజన్ కేంద్రంగా, బాన్సువాడను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ధర్నా



**పిట్లం ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ బిజెపి పార్టీల నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో రామ్మోహన్ రావు కి వినతి పత్రం అందజేశారు.జుక్కల్ మాజీ ఎమ్మెల్యే సౌదాగర్ గంగారం మాట్లాడుతూ పిట్లం మండల కేంద్రాన్ని డివిజన్ గా ప్రకటించాలని బాన్సువాడ డివిజన్ ను జిల్లా కేంద్రంగా మార్చాలని డిమాండ్ చేశారు. జుక్కల్ నియోజకవర్గం నుండి కామారెడ్డి జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే సుమారు 120 కిలోమీటర్ల ప్రయాణం చేయవలసి వస్తుందని ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని బాన్సవడను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని లేకుంటే ఈ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువడ నియోజకవర్గ ఇన్చార్జ్ కాసుల బాలరాజ్, హనుమాన్డ్లు, అడ్వకేట్ రామ్ రెడ్డి, బిజెపి నాయకుడు అశోక్ రాజ్, మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, సూరత్ రెడ్డి, ప్రవీణ్, ఇమ్రోస్, పాల్గొన్నారు.

# నూతన గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**మద్నూర్, ప్రభాతవార్త**



కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో సోమవారం జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే నూతనంగా నిర్మించబడిన గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రంథాలయం నేటి విద్యార్థులకు ప్రతి ఒకరికి ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. అనంతరం జిల్లా గ్రంథాలయ చైర్మన్ హన్మంత్ షిండేని శాలువా కప్పి సన్మానం చేసారు.అనంతరం పిల్లలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పుస్తకాల పంపిణి చేసారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్, సర్పంచ్ సురేష్,సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్, ఎంపీటీసీ సంగీత కుశల్ మరియు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంగమేశ్వర్ నాయకులు పాల్గొన్నారు.

# తుల్జా భవాని అమ్మవారిని దర్శించుకున్న మాజీ జెడ్పిటిసి

**బాన్సువాడ డిసెంబర్ 12 ప్రభాతవార్త**

తుల్జా భవాని అమ్మవారిని సోమవారం బీర్కూర్ మాజీ జెడ్పిటిసి సతీష్ దర్శించుకున్నారు. నేటికీ 8వ రోజు బీర్కూర్ మండల భైరపూర్ నుండి పందరి పూర్ వరకు మాజీ %గ్రుజ% శ్రీ ద్రోణవల్లి సతీష్ అధ్వర్యంలో బయలు దేరిన పాదయాత్ర ఈరోజు తుల్జపూర్ భవాని వద్దకు చేరుకుని తుల్జభవాని అమ్మవారిని దర్శించుకుని మొక్కు తీర్చుకున్నారు.

# డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**బిచ్కుంద ప్రభాతవార్త డిసెంబర్ 12**

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని కందర్ పల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని జుక్కల్ శాసనసభ్యులు హనుమాన్ సిందే సోమవారము ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఎంపీపీ అశోక్ పటేల్, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లికార్జున,మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు రాజు శ్రీహరి ,మాజీ జెడ్పిటిసి సందీప్పా,యిరాం గ్రామ సర్పంచ్ గంగారాం ఎంపీటీసీ జైశీల యాదవ్ సురేష్ గొండ బొగడ పాల్గొన్నారు.

# పలుగుట్టలో స్వర్ణామృతం పంపిణీ

**నందిపేట ప్రభాతవార్త:**

నందిపేట మండలం లోని పలుగుట్ట శ్రీ కేదారీశ్వర ఆశ్రమంలో ఆశ్రమ వ్యవ స్థాప కులు మంగి రాములు మహరాజ్ ఆధ్వ ర్యంలో 15 సంవత్సరాల లోపు పిల్ల లకు గర్భిణీలకు స్వర్ణామృతం పంపిణీ కార్య క్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకూలు మంగి రాములు మహరాజ్ మాట్లాడుతూ..ప్రతి పుష్యమి నక్షత్రం రోజున 15 సంవత్సరాల లోపు చిన్న పిల్లలు మరియు గర్భిణీ లకు స్వర్ణా మృతం పంపిణీ చేయడం జరుగుతుంది